# రహస్యపు ఉత్తరం

'శివరామ'

ప్రక్క వాటాలో వుంటున్న రాఘవరావుతో మాట్లాడి రంగారావు యింట్లోకి వచ్చాడు. ఆదేసమయానికి గోడ గడియారం మధ్యాహ్నం పదకొండు గంటలు కొట్టింది.

భర్త కంచంలో అన్నం వడ్డించుకొని జానకి భోజనానికి కూర్చోనబోతూండగా "అబ్బ"—అంటూ రంగారావక్కడికి వచ్చాడు.

జానకి కూరా అన్నం కలుపుకుంటూ, వసారాలో గుమ్మంలో అడ్డంగా కూర్చున్న భర్తకేసి "ఏమిటండీ" అన్నట్లుగా చూసింది.

రంగారావు ఆమాత్రానికే! "ఏం లేదే! రాఘవరావుగారు లేరూ! ఆయన వూరికి వెడుతున్నారు... నాలుగయిదురోజులదాకా రారట... ఇంటి యజమానిని కాదూ...... అందుకని..." అని మిగిలిన మాటలు పూర్తి చేయకుండా అతడు ముసి ముసి నవ్వాడు.

"ఆయన యేమన్నారండీ?"

"కొత్తగా పెండ్లిచేసుకొన్న ఆయనకు విశేషాలేముంటాయిలే ... ఏవో ఉద్యోగరీత్యా వచ్చే వుత్తరాలు తప్పితే"—తమాషాగా అన్న భర్తగారి డొంకతిరుగుడు సమాధానం జానకికి నచ్చలేదు. ఆమె అతడివంక చురచుర చూసి, "కొత్తగా పెండ్లవటం యేమిటి? ఉత్తరాలేమిటి?"—అంది సాగతీస్తూ! అప్పుడు రంగారావు అసలు సంగతి చెప్పాడు. తమ యింట్లో కాపురంవుంటూ వూళ్ళో యేదో ఆఫీసులో క్యాంపుక్లార్కు వుద్యోగం చేస్తున్న రాఘవరావు తన ఆఫీసరుతో క్యాంపుకు వెళ్ళుతూ, యింటి యజమాని అయిన తనతో—తాను తిరిగి వచ్చేవరకూ తనకువచ్చే పోస్టు పుచ్చుకొని జాగ్రత్త చేయమన్నాట్ట! కొత్తగా ఉద్యోగం సంపాదించుకొన్న రాఘవరావు—కొత్తగానే తమయింట్లో ప్రవేశించాడు. అంగులోనూ కొత్తగా పెండ్లయినవాడవటం—వల్ల తన వుత్తరాలు ఆఫీసు చిరునామాకు యివ్వటం యిష్టంలేక కాబోలు యింటి చిరునామాకు యిచ్చాడు. అవి జాగ్రత్తగా తీసివుంచమనే అతగాడు తనతో చెప్పింది. ఆ మాటలకే తాను భార్యతో చిలవలు, పలవలు సృష్టి చెప్పిందికూడా!

"ఆయన వెళ్ళిపోయారా?"—
అన్నం కలుపుకుంటూ జానకి ప్రశ్నిం-

"ఆ. తాళంవేసి వెళ్ళిపోతూనే నన్ను కేక వేసింది:"

"మంచిపని చేశారు! యింతకీ ఆ మిమ్మల్ని వుత్తరాలు తీసుకొని జాగ్ర వుంచమన్నారన్నమాట!"

"అవును!"

"మొత్తానికి ఆయనా మీలోకువ క రన్నమాట! మీకు యింతిపాలం వు వెనకా ముందూ యెవరూలేరు కనుక, కున్న యింట్లో కాలుమీద, కాలువేసు కూర్చోటమే మీపనని ఆయనకి తె దన్నమాట!"—జానకి నవ్వింది!

ఆమెమాటలు యదార్థం. రంగా వెనకా ముందూ యెవరూ లేరు: చీకూచిం అంతకంటే లేదు. దాంపత్యజీవితంలో దంపతులు ప్రవేశించి యిప్పటికి పది త్సరాలు గడచినా - యింతవరకూ సం యోగ్యత వాళ్ళకు కలగలేదు. అం కుర్రతనపు వేషాలకు వాళ్ళింకా స్వస్తి లేదు. జానకి రంగారావు మేనమామకూ అందువల్ల ఆమె యెక్కువ చాక్కు క లాగ భర్తను ఉడికిస్తూంటుంది.

"ఇంత వుంది కాబట్టి కాలుమీద వేసుకొని అనుభవిస్తున్నాను. అదీ త రంగారావు నవ్వాడు.

"అంతే లెండి ... ఇంతకీ రాఘ


కొత్త సీరియల్

వచ్చేసంచికనుంచి
హరివంశం

రసవంతమైన పవిత్ర గాథ

సంస్కృతంలో భారతోత్తరభాగంగా వేదవ్యాసులు హరివంశం రచించారు. దాన్ని ప్రబంధ పరమేశ్వరుడు, మహాకవి ఎఱ్ఱాప్రెగ్గడ స్వతంత్రవైఖరి నవలంబించి తెనుగు చేశారు మూలమును, అనువాదమును అనుసరిస్తూ, సర్వకథావిశేషములతోను హరివంశమును వచన రూపంలో ఆంధ్ర సచిత్రవారపత్రికలో వచ్చేసంచికనుంచీ సీరియల్‌గా ప్రచురిస్తున్నాము.

ఈ కొత్త సీరియల్‌ను పాఠకులు వారంవారం చదివి ఆనందిస్తారని విశ్వసిస్తున్నాము

# ★ రహస్యపు ఉత్తరం ★

...వాళ్లావిడ్ని యెప్పుడు తీసుకు వస్తా ...న్నారూ ?"

...ంగారావు ముసి, ముసి నవ్వాడు:

"వాళ్ల మామగారు తొందరగా - అంటే వెంటనే పంపేంచరనుకుంటాను! పాపం అమాయకుడు ... ఉత్తరాలు వస్తాయ్ ... జాగ్రత్తగా దాచండి ... అని నాలుగుసార్లు చెప్పాడు."

జానకి మజ్జిగాఅన్నంలోకి వచ్చింది: రాఘవరావు మాటలమీద దృష్టి వుంచుకొన్న రంగారావే తిరిగి అన్నాడు: "ఆయన అన్నిసార్లు చెప్పాడు ... ఒక వేళ ఆవిడగారు...యీాయనగారికి ప్రేమ లేఖలు వ్రాస్తుందేమో...ఏది ... నేనీకు ఒకప్పుడు వ్రాసినట్లుగా..."

"చిత్రం"–జానకి కోపంగా భర్తకేసి చూసింది.

"మనం ఆ వుత్తరాలు జాగ్రత్తగా దాచాలి."

"అంతేనా...విప్పిచదవాలికూడానా?"–జానకి యీ మాటలు వెక్కిరింపు ధోరణిలో అంది!

అయితే ఆమె మాటలు రంగారావుకు ఎలక్ట్రిక్ షాకు తిన్నంత బాధను కల్పించాయి! ఖర్మం ... ఏమంటే రంగారావుకు యితరుల వుత్తరాలు చదవటం అంటే మహా సరదా! ఈ బుద్ధి పుట్టుకనుంచి వున్నదే! చిన్నతనంలో ఓమారు పరాయివాళ్ళ వుత్తరం చదవటంవల్ల "మా వుత్తరం నువ్వెందుకు చదవవలసి వచ్చింది"–అని వాళ్లు ఈయనగార్ని చావగొట్టి వదిలేశారుకూడా! చావు తప్పి కన్ను లొట్టపోయినట్లుగా ఆ సంఘటన జరిగినా—యిప్పటికి రంగారావు ఓ వ్యక్తి అయినా ఆ దుర్గుణం యింకా అతడ్ని వదలి బయటకు నిష్క్రమించ లేదు. ఇప్పటికీ అతడు యితరుల వుత్తరాల్ని చదవటానికి కుతూహలంత చూపుతూంటాడు. అయితే అవకాశమే లభ్యం కావటంలేదు.

రంగారావు చుర, చుర భార్యకేసి చూశాడు:

అప్పటికి జానకి మజ్జిగాఅన్నం పూర్తి చేయటంగూడా జరిగిపోయింది.

"ఏం ఉత్తరాలు విప్పి చదువుకోమన్నారా?"—జానకి తిరిగి వెక్కిరింపుగా అంది!

"చదువుకోమనటమే కాదు" తిరిగి వుత్తరాలకు ప్రత్యుత్తరాలు రాయమన్నాడు కూడా"...రంగారావు ఉక్రోషంతో యీ మాటలన్నాడు.

కంచం, చుట్టుతా వున్న మెతుకుల్ని యెత్తుతూ జానకి ఫకుక్కుమని నవ్వింది. ఆ నవ్వుతో - ముత్యాలవంటి ఆమెపళ్లు బయటకు ఒక్కసారి కనిపించాయ్!

"అయితే అలానే కానివ్వండి చిన్నంతనంలో మీకు లెంపకాయలతో సరిపోయింది. ఈసారి...కోర్టులకే వెళ్ళొచ్చు."

"నోరుముయ్యి..."- ఏం చెయాలో తోచని పరిస్థితిలో రంగారావు గర్జించాడు.

జానకి, ఎంగిళ్లి యెత్తుకుంటూ. "మూసుకుంటానుకానీ...మీ రటువంటి పనిమాత్రం





సాటి పోటిలేని సత్కారం

మిచ్చెల్స్


కిసాన్ పానీయాలు*

ఆరంజి స్క్వాష్ · లెమన్ స్క్వాష్ · లెమన్ బార్లీ · ఆరంజి బార్లీ · మామిడి స్క్వాష్ · గ్రేప్ ఫ్రూట్ స్క్వాష్ · లైంజూస్ కార్డియల్ మొదలైనవి.

మధురమైన ఈ పండ్ల పానీయం వాటి కెంత బాగుంటుందో మీరే తెలుసుకోగలరు. మంచి పండ్ల రసాలతో చేయబడిన ఈ పానీయాలను సంవత్సరం పొడుగూనా సేవించవచ్చును. ఇవి మీ కుటుంబానికంతా తగినవి. ప్రతి అతిథికి తప్పకుండ ఇవ్వండి. ఎల్లప్పుడు ఒక సీసా ఇంట్లో ఉంచుకోండి.

*ఫలములు, కాయల ఉత్పత్తులకు భారత ప్రభుత్వంచే జరుపబడిన అఖిలభారత ద్వితీయ పోటీ ప్రదర్శనంలో కిసాన్ తయారుచేసిన పానీయములకు ఒకటవ రెండవ బహుమతులు ఇవ్వబడినవి.

కిసాన్ ప్రాడక్ట్సు ప్రైవేట్ లిమిటెడ్, బెంగుళూరు



చేయకండి. అభాసయిపోతాం" – అంది. రంగారావు కోపంతో భార్యను కొట్టడానికి చేయి యెత్తబోయాడు. కానీ బయట యెవరో కేక వేయటంతో, కోపాన్ని దిగమ్రింగుతూ: "వస్తున్నా" అంటూ అతడు బయటకు నిష్క్రమించాడు.

*     *     *

మర్నాడు...మధ్యాహ్నం రెండుగంటల వేళ...జానకి వంటంట్లో – కుంపటిమీద పకోడీలు తయారు చేస్తోంది. రంగారావు, నడవగుమ్మంలో కూర్చుని, మధ్య, మధ్య ఓ వేడిపకోడీ తింటూ...ఆ వాసనను ఆస్వాదిస్తున్నాడు. ఇంతలో బయటనుంచి పోస్టుమేన్ కేక వేశాడు. రంగారావు బయటకు నడచి, మరి రెండునిముషాల అనంతరం, రెండుఉత్తరాలతో అక్కడికి వచ్చాడు.

"ఎవరివండీ ఆ ఉత్తరాలు?" – జానకి తెలియనట్లుగా అడిగింది.

"మనకు ఉత్తరాలువ్రాసే మహానుభావు లెవరున్నారు?" – రంగారావు, యథాధోరణిలో, మంచితనంగా అన్నాడు.

"అందర్నీ ముందుగానే మింగేస్తే...రాసేవాళ్ళెవరుంటారు? పోనీ రోజూ...మీ ఎడ్రసు వ్రాసిన కార్డు పోస్టులో ఒకోటి పడేస్తుండకూడదూ? కనీసం...మీరు వ్రాసుకొన్న ఉత్తరం అయినా మీకు వస్తూంటుంది రోజూ."

"నీ అధిక తెలివితేటలుకు సంతోషించాం...కానీ అవతల పకోడీలు మాడిపోతున్నాయ్."

"వాటికీ ఆ వచ్చిన ఉత్తరాలమీదకే దృష్టిపోయింది..." జానకి వాటినితీస్తూ తమాషాగా అంది!

"చిత్తం..." అంటూ రంగారావు ఆ ఉత్తరాలపై చిరునామాలు జాగ్రత్తగా పరిశీలించుతున్నాడు. ఆ రెండూకవర్లే! ఒకదానిమీద దస్తూరీ ఆడవాళ్ళదిలాగవుంది. మరోదానిమీదది మగవాళ్ళ దస్తూరీయే!

"ఆ రెండూ ఆయనవేనా?"

"ఊ..."

"ఆఫీసువా? స్వంతమా?"

"ఆఫీసు విలావుండవ్...స్వంతమే...ఒకటి వల్లూరిపల్లినుంచీ, మరోటి పిఠాపురం నుంచీ..." ఉత్తరాలమీదవున్న ముద్రలు జాగ్రత్తగా పరిశీలనచేస్తూ అన్నాడు రంగారావు!

"వల్లూరిపల్లి ......ఓ......అది వాళ్లావిడ రాసి వుంటుంది...... రెండోది ...... పిఠాపురం నుంచి వాళ్ళ పెదనాన్నగారు వ్రాసివుంటారు ... ఇంతకీ యెవరు వ్రాస్తే మనకెందుకులెండి"... జానకి తనకు తెలిసిన విషయాలీలా బయట పెట్టింది.

"అంతేలే"...తమమాషాగా అన్నరంగారావు, కవర్లను తనకళ్ళకెదురుగా పెట్టుకొని ఉత్తరంవున్న భాగాన్ని జాగ్రత్తగా పరీక్షిస్తున్నాడు.


జానకి పకోడీలు చేయటం పూర్తయింది. బూరెల మూకుడు కుంపటి మీంచి దింపుతూ! "అలా చూస్తున్నా రెందుకండీ" అంది!

"ఏం చూడకూడదా?"

"అవి మన ఉత్తరాలు కానప్పుడు" చూడటం మనకనవసరం" – జానకి పకోడీల ప దూరంగావుంచి, కుంపట్లో నిప్పులు మీదకు వంచి, నీళ్ళుజల్లింది.

"నాకు చూడాలనివుంది"...రంగా తన వుద్దేశాన్ని బయటపెట్టాడు.

"నామాట విని మానేయండి! అది పని...ఇంత వయస్సు వచ్చిన మీరు" జానకి, మిగిలిన మాటలు అనలేక



# ★ రహస్యపు ఉత్తరం ★

...సి చూసింది.

అది తప్పుకు పనయితే అవవచ్చు...అది చాలా సరదా" - రంగారావు భార్య ...టలు వినిపించుకోకుండా వాటిని ...య బోయాడు. జానకి ఆఖరి ...ంగా" మీరా వుత్తరాలు చించితే ...చంపుకుతిన్నంత ఒట్టే"-అని వుపయో...సింది! కాని - ఆమాట లాకు ఆ సెలో అతడు వాటిని చించి పారేశాడు!

...ంత పని చేశారండీ! ఇంత వయస్సు ...నా...మీ కుర్రతనపుబుద్ధులు పోలేదు. ...ధంగా చేస్తే...మరెవరయినా గుమ్మం ...క్కా రాండీ?" జానకి బాధగా అం...ది.

...గారావు ముసి ముసి నవ్వుతూ ఒక ...లో కాగితాలు తీశాడు. అది వల్లూరి ...ంచి వచ్చిన ఉత్తరం. అంతక్రితం ...ప్రాహించినట్టుగానే ఆ వుత్తరం ...ంది రాఘవరావు భార్య ఛాయ. ...గా దాంపత్యజీవితంలో ప్రవేశించిన ...వచ్చీరాని భాషతో, వంకర టింకర ...లతో - ప్రేమను, విరహవేదననూ ...స్తూ, తాను ఒంటరితనం భరించలేక ...ది కనుక, రెండు రోజులు వుద్యో...సెలవుపడేసి రావలసిందంటూ ఆమె ...ది.

...లో వుత్తరం - పితాపురం బంధువులు ...సంబంధించిన విషయాలేవో ...రు:

...డు వుత్తరాల్లోనూ రంగారావుకు ...వుత్తరం బాగా ఆకర్షించింది. ...గా నకశారి వడిగా వుత్తరం చదివే ...గాడు, ఆ కవరుమీద చిరునామా ...జాగ్రత్తగా చూశాడు: చిరు...గాడా ఛాయ వ్రాసింది! "నీకంటె ...భర్తమీద ప్రేమ వొలకబోస్తూ, ...లా వ్రాసిందో చూడు..." రంగా...జానకిముఖం, ముడుచుకున్నా, ...న్ని విగ్గరగా రెండుమార్లు చదివి, ...నవ్వుతూ, మధ్య మధ్య "ఓహో" ...ది.

...త మూర్ఖంగా మీరు యిప్పుడు ...గారని నేను అనుకోలేదు"— జానకి అంది.

...రావు యింకా ఆమె మాటలు ...లేదు "ఓ...ఈపితాపురంతో తరం ...ంది! రాఘవరావుకు పితాపురం దగ్గర ...కరాలు పొలం వుందన్నమాట!" ...క్క పెదకాన్న వేయిరూపాయలు ...కి వున్నాడన్నమాట!"-అన్నాడు.

"ఏమండి ఇప్పుడీవుత్తరాలు చించారు గదా...రాఘవరావుగారికేలా సమాధాన పరుస్తారు?"— జానకి దూరం ఆలోచించకుండా బాధగా అడిగింది:

"ఎలా అయితే అలాగే."

"ఈలాగే యిస్తారా? ఇటువంటి పని చేసినందుకేగా-మీ చిన్నతనంలో మిమ్మల్ని చితకకొట్టింది"

"అది...చిన్నతనం"— రంగారావు తమాషాగా నవ్వాడు.

"మరీ పెద్దతనంలో మీరేం చేస్తారు?"

"చూద్దువుగాని"— రంగారావు లేచి నిల్చుని ఓ పెట్టె దగ్గరకువెళ్ళి, దాన్ని తెరిచాడు; అందులోంచి యెప్పుడో కొని వుంచిన రెండుపోస్టేజి కవర్లు తీశాడు. కవర్లలో ఆ వుత్తరాలు వుంచాడు. వంకర టింకరగా రాఘవరావు చిరునామా వాటిమీద వ్రాశాడు. రెండుకవర్లు జాలుకతడితో అంటించాడు!

"ఇప్పుడీ కవర్లనేం చేస్తారూ?"— జానకి అర్థంకాని ధోరణిలో అడిగింది!

"ఇప్పుడు నేరుగావెళ్ళి పోసుబాక్సులో వాటిని పడేస్తాను. అవి తిరిగి రేపు మనకి వస్తాయి. వాటి నాయనకిచ్చేస్తాను. మరి అనుమానించటానికవకాశం వుండదుకదా!" రంగారావు యీలా తన తెలివి ప్రదర్శించడంతో జానకి ముఖం వికసించింది. పెద్దగా వుత్తరాలు చిరునామాలు పరిశీలించితే కానీ యీ రహస్యం బయటపడదు!

"బాగుందండీ! మీ బుర్ర మాత్రం తక్కువదా?...అయిందేదో అయింది కానీ మనకీ పోస్టుఖర్చు రెండణా? మరిటువంటి పని మాత్రం చేయకండి...పుణ్యమాయిరి" అంది జానకి పకోడీలు అప్పుడు నోట్లో పెట్టుకుంటూ!

"ఏం భయంలేదు...నాకిదో సరదా"- రేపు చిరునామా వ్రాసే మీరా మారిస్తే సరి అన్నాడు రంగారావు నిర్లక్ష్యంగా భవిష్యత్తు గురించి తలబోస్తూ. అవిధంగానే అతడు నిర్లక్ష్యంగా ప్రవర్తించాడు.

* * *

నాలుగురోజులు గడిచాయి.

ఆ సాయంకాలం రంగారావు, రాఘవరావుతో పిచ్చాపాటి మాట్లాడుతున్నాడు. ఆ మధ్యాహ్నమే క్యాంపునుంచి తిరిగి వచ్చిన రాఘవరావుకు వచ్చిన వుత్తరాలు రంగారావిచ్చేశాడు.

"వుత్తరాలన్నీ చూసుకొన్నారాండీ?" యోగక్షేమాలమధ్య రంగారావడిగాడు:

"చూసుకొన్నానండి"— రాఘవరావెందుకో మునీ, మునసవ్వాడు.

"మీకు తరుచుగా క్యాంపులు తిగులుతూంటాయండీ?"

"అవునండి."

"మీ అత్తారివూరు యేమిటన్నారు?"— తెలిసి వున్నా తమాషాగా అడిగాడు రంగారావు. ఈ ప్రశ్నలడగటం అతడికి పూర్తిగా అనవసరం. కాని నోటిదురద, తనకు తెలిసిన. తెలుసుకొన్న విషయాలన్నీ, కోతితో అడిగిస్తూంది.

"వల్లూరిపల్లి"...రాఘవరావు సమాధానం యిచ్చాడు.

"మీ యింటిపేరు...రామేశ్వరంకదూ."

"అవునండి."

"మీకు పితాపురంలో బంధువు లున్నట్లున్నారు?"

"అవునండి"— రాఘవరావెందుకో, రంగారావు వయిపు తీక్షణంగా చూశాడు!

"మీ ఆడవాళ్లను ఎప్పుడు తీసుకువస్తారూ?"

— రాఘవరావు సిగ్గుపడుతూ "అప్పుడే"— అన్నాడు.

"అయితే ఇంకా అంతా కొత్త అన్నమాట!...వల్లూరిపల్లి యెప్పుడు వెడతారూ?"

"వెళ్లాలనుకుంటున్నా...కాని ఏ లెక్కడండీ?"— రాఘవరావు యేమిటో యోచిస్తూ


అందమునకు ఆరోగ్యమునకు వసంత్ సబ్బులు




వసంత్ సోప్ వర్క్సు లిమిటెడ్,
వసంత్ నగర్ :: మదరాసు.

సమాధానం యిచ్చాడు.

రంగారావు తిరిగి యేదో అడిగాడు... రాఘవరావు యేవో సమాధానాలు యిచ్చాడు...అలా కొంతకాలం గడిచింది.

*     *     *

మరి నాలుగు రోజులు అనంతరం...

రాఘవరావు యింటికి తాళం వేసి, కేంపుకు వెడుతూ, యింటి యజమాని రంగారావును పిలచాడు

రంగారావు వచ్చాడు.

"నే క్యాంపుకు వెడుతున్నాను సార్! నాలుగయిదు రోజులదాకా రాను."

"మంచిది సార్."

"మీతో ఓ ముఖ్య విషయం చెబుతున్నాను. మీ కిటువంటి శ్రమ కల్పించుతున్నందుకు దయతో నన్ను క్షమించాలి"...రాఘవరావు నవ్వాడు.

"శ్రమ కేమిటండీ? అసలు యేమిటి?"

"నాకో ముఖ్య రహస్యపు టుత్తరం రావాలి! దాన్ని రెండు మూడు రోజుల్లో నే ఎక్స్‌పెక్ట్ చేస్తున్నా...తీరా క్యాంపు వచ్చింది...నాలుగు రోజులదాకా తిరిగి రావటానికి వీలుండదు."

"అలా మీ అత్తారివూరు వెడతారా?"... రంగారావు గొప్పగా అడిగాడు.

"ఏమో చెప్పలేను కానిండి; మీరీ హెల్ప్ చేసిపెట్టాలి! మీరు తండ్రి తరువాత తండ్రి అంతటివారు. వచ్చేది ముఖ్యమైన రహస్యపు వుత్తరం. దయవుంచి—మీరు దాన్ని తీసుకొని జాగ్రత్తగా వుంచండి."

—ఆ మాటలు రంగారావుకు చిరునవ్వు తెప్పించాయి. "ఇంత స్వల్ప విషయానికి మీరంతగా చెప్పాలా? తప్పకుండా తీసుకుంటా...మీ రొకటీ...నే నొకటీనా"— అన్నాడతను.

రాఘవరావు ముసిముసి నవ్వుతూ: "మరచిపోకండిసుమా"—అంటూ బయటకు వెళ్లిపోయాడు. రంగారావు మహదానందంతో తన వాటాలోకి నడిచాడు.

ఇప్పటికే పొడుగయిన యీ కథను మరి పొడిగించటం సబబు కాదనుకుంటాను...

రాఘవరావు వెళ్లిన మూడో దినాన అతడి పేరున ఒక్కగా ఒక్క కవరు వచ్చింది. మరి టపా లేదు. రహస్యపు వుత్తరం కోసం—ఆదుర్దాతో యెదురుచూస్తున్న రంగారావు, ధర్మపత్ని జానకి సమక్షంలో ఆ వుత్తరాన్ని యథాధోరణిలో (ఆమె వద్దంటున్నా) చించి, అందులో వున్న రెండు ఉత్తరాలూ తనలో తాను చదువుకొని నిర్ఘాంతపోయాడు. మొదటి ఉత్తరంలో రాఘవరావు భార్య క్షేమ సమాచారాలు మాత్రమే వ్రాస్తూ దానితో భర్త తనకు వ్రాసిన ఉత్తరాన్ని—ఆయన కోరిక ప్రకారం త్రిప్పి పంపింది. చాయ త్రిప్పి పంపిన వుత్తరంలో రాఘవరావిలా వ్రాశాడు: "మన యింటి యజమానికి వచ్చిన వుత్తరాల్ని (అవి ఎవరివయినా సరే) చింపి చదవడమనే పెద్దరోగం వుంది. ఒకళ్ళ వుత్తరాలు మరొకళ్లు చదవకూడదనే సంగతి ఆయన వయస్సు వచ్చినా గుర్తించనందుకు విచారం! అమాయకుడు— కొత్త కవర్లలోకి వుత్తరాలు మార్చినంత మాత్రాన బయట పడకుండా పోతాడా? అన్ని వుత్తరాలమీద చిరునామా దస్తూరీ ఒకేవిధంగా వున్నప్పుడు—సిరా మారిస్తే మాత్రం దొరికిపోడూ?

మన విషయంలో ముందుగానే దొరికిపోయాడు. ఈ రోగం తగ్గటానికి మంచి యింజక్షను డోసు ఇవ్వాలి. అది నోటిమాటలకల పని చేయదు. పైగా ఇటువంటి స్వల్పవిషయాన్ని గురించి ముఖాముఖాలు మాట్లాడుకొని, మొహమాటం చెడగొట్టుకోవడం నా కిష్టంలేదు. అది మంచిది కూడా కాదు. అందువల్ల ఆయన దారికొచ్చేదాకా నువ్వు నాకు వ్రాసే వుత్తరాల్లో 'ప్రైవేట్' విషయాలు వ్రాయటం మానాలి. ఎవరో చూస్తుంటే విన్నాను. మన ఇంటి యజమానిలాగే, ఒకాయన ఏదో వుత్తరం వ్రాస్తూంటే, వెనకాలనుంచి ఓ వ్యక్తి చూడసాగించాట్ట. అది కనిపెట్టిన ఉత్తరం వ్రాసే వ్యక్తి, అవతల వ్యక్తికి గుణపాఠం నేర్పడం కోసం......ఉత్తరంలో అసలు సంగతి వ్రాయటం మాని..."నా వెనకాల నిల్చుని నే వ్రాస్తున్న విషయాలు చూస్తున్న దరిద్రుడొకడున్నాడు. అందువల్ల మరి విశేషాలు వ్రాయటం మాని ముగిస్తున్నాను." వ్రాశాట్ట! ఆలాగే మన..."

—వుత్తరాలు చదువుకొన్న రంగారావు ముఖం కందగడ్డయింది. ఆ రహస్యపు వుత్తరం సంగతి అతడేం చేసినదీ మన కవసరం కానీ అప్పటినుంచీ రంగారావులో ఇతరుల ఉత్తరాలు చూసే రోగం నశించిందని తెలిసింది.

